# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పూజా విధానము

## (షోడశోపచార సహితము)





ధనిష్ఠ

ప్రథమ ముద్రణ : 2010 శ్రీ రామనవమి
ప్రతులు : 1,000

వెల : రూ॥ **10-00**

*ప్రాప్తిస్థానము :*
జగద్గురు మందిరము
(ది వరల్డ్ టీచర్ టెంపుల్)
'రాధామాధవమ్' 14-38-2,
ముప్పిడి కోలనీ,
విశాఖపట్నం - 530 002.

*ముద్రణ :*
ఎక్సెలియన్ ప్రింటింగ్ స్కూల్
విశాఖపట్నం 530 016.
☏ 0891-2747320, 98480 75132.

# ధనిష్ఠ

"ధనిష్ఠ" అనగా ధనపూరిత దివ్యవాయువు. ధనమనగ దివ్య సంపద. అది కేవలము డబ్బుకాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవన వైభవమునకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్య ప్రజ్ఞలను ధనమనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పుచేసి వ్యాప్తి చేయుటకు 'ధనిష్ఠ' **1992**లో జనించినది.

"ధనిష్ఠ" మాస్టర్ పార్వతీకుమార్‌గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తకముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందించునట్టి యజ్ఞార్థ కర్మను చేపట్టినది.

"ధనిష్ఠ" ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యాన మందిరమును, సద్గోష్ఠికై వలసిన ప్రశాంత వాతావరణమును- *"జగద్గురు మందిరము"*గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

# ముందుమాట

దక్షిణాపథమున శివశక్తుల ఆరాధనతోపాటు గణపతి - షణ్ముఖుల ఆరాధన కూడ మెండుగ గోచరించును. అగస్త్యమహర్షి ఈ ఆరాధనమును మిక్కుటముగ పామరులకు సహితము అందించిన మహర్షి.

కుమారుని ఆరాధనము సర్వశుభప్రదము. మన యందలి షట్చక్రము లన్నియు ఒక సూత్రమున కమర్చినచో కుమార దర్శనము కాగలదు. నిత్యనూతనమగు దివ్యతేజమే కుమారుడు. ప్రకృతి పురుషులైన పార్వతీ పరమేశులు వేయి దివ్యసంవత్సరములు ఆత్మీయ అనురాగములతో మెదలిన పిదప ప్రాదుర్భావమైన దివ్య తేజస్సే కుమారుడు. కుమారు డన్నను, కృష్ణు డన్నను ఒక్కటియే. వారిరువురును తేజోస్వరూపులే. కుమార తత్త్వము పరిపూర్ణముగ భూమిపై అవతరించినపుడు శ్రీకృష్ణుడై గోచరించును. ఇరువురును బ్రహ్మముయొక్క

తేజోస్వరూపులే. ప్రకృతియొక్క పూర్ణ సౌందర్య స్వరూపులే. ఒకరికి నెమలి వాహనము కాగ, మరియొకరికి నెమలికన్ను శిఖిపింఛమై నిలచినది. ఒకరికి శక్తి ఆయుధము కాగ, మరియొకరికి ఆ శక్తియే వేణువుగ రూపు దాల్చినది. ఇరువురును సుబ్రహ్మణ్యులే. స్త్రీ పరివేష్ఠితు డయ్యును బ్రహ్మచర్యమున నున్నవాడు శ్రీకృష్ణుడు. స్త్రీలను దరిచేర నీయనివాడు కుమారుడు. ఇట్టి సామ్యము లెన్నియో యుండుటచే కుమారు డన్నను, కృష్ణు డన్నను ఒక్కటియే యన్న భావము తెలిసినవారికి తెలియును.

కుమారుడు శివతేజ మగుటచే శివకుమారుడు. పార్వతీ తనయు డగుటచే పార్వతీకుమారుడు. అగ్నిచే గ్రహింపబడుటచే అగ్నికుమారుడు. పవిత్ర గంగానదిచే ధరింపబడుటచే గంగానందనుడు. కృత్తికలచే ధరింప బడుటచే కార్తికేయుడు. భూమిపై దర్భలపై జనించుటచే శమీతనయుడు. ఆరు ముఖములు గలవా డగుటచే షణ్ముఖుడు. ఇట్లనేకానేక నామములతో కుమారుడు విరాజిల్లు చున్నాడు.

అరిషడ్వర్గములగు కామ క్రోధ మోహ లోభ మద మాత్సర్యములను క్షణకాలమున నిర్మూలింపగల మహాశక్తి సంపన్నుడు కుమారుడు. మనసున ఆవరించి పీడించు చున్న దుర్భావము లన్నియు సంహరింపబడవలె నన్నచో, కుమారుని ఆరాధనము ప్రధానమై యున్నది. దివ్యకామము తేజరిల్లవలె నన్నచో అతని ఆరాధనమే దిక్కు. కామము పరిపరివిధములుగ ప్రసరింపక దైవము వైపునకు మరల్ప బడవలె నన్నచో కుమార ఆరాధనము తప్పక నిర్వర్తించు కొనవలెను. కుమారుని ఆరాధించినచో షట్చక్రములు వికసించి ప్రతిమానవుడు ఒక దైవకుమారుడై విలసిల్లగలడు.

'శరవణభవ' అను ఆరు అక్షరములను ఆజ్ఞ నుండి మూలాధారము వరకు నిత్యము న్యాసము చేయుచు షట్చక్రముల మొత్తమును ఒక శక్తిదండముగ దర్శించుట కుమారవిద్య. అట్టివారు పరిపూర్ణు లగుట తథ్యము. ఆరు ఋతువుల సంవత్సర చక్రము ఒక షడ్భుజి. కుమారుడు షణ్ముఖుడు. ఆరు ఋతువుల యందలి కాలస్వరూపమును

షణ్ముఖునిగ ఆరాధనము చేసినపుడు సంవత్సర పురుషుడు దివ్యానుభూతి నీయగలడు.

గోళరూపము బ్రహ్మము కాగ, ఘనము (Cube) కుమారుడని పరమగురువు పైథాగొరస్ నిర్వచించెను. ఘనమునకు ఆరు ప్రక్కలు (ముఖములు) ఉన్నవి. కుమారునకు ఆరు ముఖము లున్నవి. ఘనములు గాని, ముఖములు గాని ఎట్లేర్పరచినను ఒకే రూపము గోచ రించును. ఈ రెండు ఆకారములకు తలక్రిందు లగుట యుండదు. అట్లే కుమార తత్త్వమున నిలచిన వారికి తల, క్రిందు లగుట యుండదు. విషమ పరిస్థితుల యందు కూడ వారు నిశ్చలులై యుందురు. పూర్ణులై యుందురు. ఇట్టి పూర్ణత్వమునే దేవతలు కూడ కోరు కుందురు. అట్లవతరించిన పూర్ణమూర్తియే కుమారుడు. అతని యందు లేని విద్య లేదు. లేని శక్తి లేదు. అతనిని మించిన అందగాడు లేడు. అట్టివాని నారాధించని జన్మము విగతఫలమని షణ్ముఖ ఆరాధకులు భావింతురు.

కుమారు డున్నచోట కామ ముండదు. విష్ణు కుమారు డైన కామదేవుడు, శివకుమారుడైన షణ్ముఖుని చూచుట కైన భీతిల్లునట! అట్టి కుమారుని పూజించుట సర్వ శ్రేయస్కరము కాగ, ప్రత్యేకముగ మంగళవారము పూజించుట ఫలసిద్ధిని కలిగించునని పెద్దల అభిప్రాయము. తంత్రపరముగను, మంత్రపరముగను, యోగపరముగను కుమారుని వైశిష్ట్యము వర్ణింప నలవికానిది. ఆరాధకులకు కుమారుడే స్వయముగ అన్నియును తెలియజేయుచు అనుగ్రహింపగలడు.

కుమారుని వైశిష్ట్యమును తెలియుటకు ఎక్కిరాల కృష్ణ మాచార్య గురుదేవుల ప్రసంగము నొకటి ~~ఈ~~ పుస్తకమున కూర్చబడినది. పాఠకులు తప్పక ఆ ప్రసంగమును పఠించి విశిష్టమగు రహస్యములను గ్రహింతురు గాక!

పూజావిధానములను సంవత్సరమున కొకటి చొప్పున శ్రీరామనవమి సందర్భముగ ఏర్పరచు శుభసంకల్పము వడలి సూర్యప్రకాశరావు దంపతికి దైవానుగ్రహముగ

లభించినది. తొమ్మిది సంవత్సరములకు పైగా ఈ శుభ కార్యము ఆ పుణ్యదంపతి భక్తిశ్రద్ధలతో దీక్షాయుతముగ నిర్వర్తించు చున్నారు. తదనుగుణమైన ఆశీర్వచనమును కూడ పొందుచునే యున్నారు. వారి కుటుంబము క్రమముగ వృద్ధి చెందుచునే యున్నది. వారికి షణ్ముఖుని ఆశీర్వచనము పరిపూర్ణముగ నుండవలెనని ఆకాంక్ష. అదియే ఆశీర్వచనము కూడ.

ఎక్వేరియన్ ప్రింటింగ్ స్కూల్ సోదరబృందము, ధనిష్ఠ సోదరబృందముల సహకారముతో పూజావిధాన ప్రచురణ మహాయజ్ఞము నిర్మలముగ కొనసాగుచున్నది. వారికిని కుమారుని ఆశీస్సులు లభించు గాక!

*వికృతినామ సంవత్సర*
*శ్రీరామనవమి.* — **కంభంపాటి పార్వతీకుమార్**
బుధవారం, **24-3-2010**

## కుమారస్వామి

### (మాస్టర్ ఇ.కె. గారి 'రామాయణ ప్రసంగములు' నుండి)

పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిగిన తరువాత వారు సహస్ర దివ్యసంవత్సరాలు గృహస్థధర్మం అవలంబించి సంతానము కోసం వేచియున్నారు. అనగా సర్వమూ నిండి యున్న పరమాత్మ, ప్రకృతితో కలసిన చిరకాలానికి సంచలనం కలిగి, సృష్టికి ఉన్ముఖత్వం సిద్ధిస్తుంది. అప్పటికి రుద్రుని తేజస్సు వలన పార్వతీదేవి గర్భం ధరించింది. కాని ఆ తేజస్సును ఆమె భరించలేకపోయింది. అప్పుడు వాయుదేవుణ్ణి సహాయ మర్థించి, అతని ద్వారా ఆ తేజస్సును అగ్నిహోత్రుని దగ్గరకు పంపింది. అగ్నికూడ ఆ తేజస్సును భరించ లేకపోయాడు. వాని నుండి చింది,

చెదరి ఆ తేజస్సు అగ్నిశకలాలుగా వెలిగింది. అప్పుడు అగ్ని ఏడు రంగుల జ్వాలలుగా తన భార్యయైన స్వాహా దేవితో సుఖ మనుభవించాడు. అందులో ఆరు రకాల మంటలుగా మాత్రం స్వాహాదేవి అగ్నితో విహరించింది. ఆ మంటలు కృత్తికల రంగులతో వ్యక్తమయ్యాయి. కృత్తిక లను సప్తర్షుల భార్యలని శాస్త్రం చెబుతుంది. కృత్తికా నక్షత్ర వ్యూహంలో ఆరు నక్షత్రాలు దృశ్యాలు, ఒకటి అదృశ్యం. ఆ ఒక్కటీ అరుంధతియై వసిష్ఠ నక్షత్రం ప్రక్కనే వెలుగుతూ ఉంటుంది. ~~ఈ~~ కారణంగా అగ్నిజ్వాలలో కృత్తికలలో గల ఆరు నక్షత్రాలు ఇమిడి ఉన్నాయి. కాని, ఏడవది అయిన అరుంధతీ తత్త్వం లోపించింది. దీనినే మన పురాణాలు ఒక చక్కని కథగా బోధ చేస్తాయి. అదేమి టంటే పూర్వం, అగ్నిహోత్రుడికి సప్తర్షుల భార్యలపై మనస్సు కలిగిందట. అతని భార్యయైన స్వాహాదేవి అతనిని ఆ అపచారం నుండి కాపాడడానికి తానే సప్తర్షుల భార్యల రూపం ధరించి, తన భర్తతో విహరించే ప్రయత్నం చేసిందట. ఒక్క అరుంధతీ

దేవి రూపం మాత్రం ధరించ లేకపోయిందట. మానవుని యోగసాధనలోని ధ్యానగతమైన తేజస్సు షడ్చక్రాలలో సిద్ధులుగా అనుభవింపబడుతుంది. ఏడవది సహస్రారంలో మానవుని ప్రజ్ఞకు అందని వెలుగులో తప్ప దర్శింపబడదు. ఇది యోగులకు అనుభవైక వేద్యమైన సత్యం.

ఆకాశంలో గ్రహాలు కాక నక్షత్రాలు వేరుగా కనిపిస్తాయి. ఒక్కొక్క నక్షత్రం ఒక్కొక్క సూర్యుడు. అందులో కొన్ని మన సూర్యుని కన్న ఉత్తమమైనవి, కొన్ని తక్కువైనవి ఉన్నాయి. ఈ ఉత్తమత్వం కాంతి విషయంలో కాదు. ఆధ్యాత్మిక జ్ఞాన దర్శనాదుల విషయంలో. ఒక సూర్యుని ఆధ్యాత్మిక శక్తి ననుసరించి, అతని సౌర కుటుంబంలో ఉన్న గ్రహాలపై నివసించే జీవుల ఆధ్యాత్మిక జ్ఞానానందానుభూతికి పరిమితి ఏర్పడుతుంది. ఈ విషయంలో సూర్యునికి, సూర్యునికీ నడుమ తేజోరూపంగా ఆధ్యాత్మికతను ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతూ ఉంటుంది. అందులో గురుశిష్య సంబంధం వంటి సంబంధం

అనువర్తిస్తుంటుంది. ఏడుగురు ఆధ్యాత్మిక సూర్యులు, ఐదుగురు తక్కువ శక్తిగల సూర్యులు కలిసి, ఒక పెద్ద కేంద్రం చుట్టూ తిరుగుతూ ఉంటారు. (ఈ శాస్త్రాన్ని గురించిన వివరాలు 'ఏలిస్ ఏ. బెయిలీ' అనే బ్రహ్మవాదిని రచించిన *"ఈసోటరిక్ ఎస్ట్రాలజీ"* అనే ఆంగ్ల గ్రంథంలో చూడగలరు.) మన భూమిపై గల జీవులకు మన సప్తర్షి మండలం అనబడే నక్షత్రాలు ఆధ్యాత్మిక సూర్యులు. అలాగే కృత్తికలు అనబడే నక్షత్రాలు కూడా. ఈ నక్షత్రాల నుండి ఆశీర్వచన రూపాన వ్యక్తం చేయబడే ఆధ్యాత్మిక కిరణ పుంజాలతో ప్రతి యోగి బ్రహ్మరంధ్రం వెంటనున్న చక్రాలకు సంబంధం ఉన్నది. ఈ సంబంధాన్ని అనుస రించి జరిగే ఉపదేశ రహస్యాలైన అనుభూతులన్నీ కుమార సంభవ కథలో యిమిడి ఉన్నాయి. కనుకనే అగ్నిదేవుని ద్వారా (యోగశక్తి ద్వారా) పుట్టిన కుమారస్వామికి (ఆధ్యాత్మిక జన్మమెత్తిన యోగికి) కృత్తికలు పాలిచ్చి పెంచాయి. అలా ఉద్భవించిన కుమారస్వామికి ఆరు

ముఖా లున్నాయి (అవే షట్చక్రాల మూలాన అనుభూత మయ్యే ఆరు యోగానుభూతులు. ఆరుగురు కృత్తికలు ఒక్కమారుగా కుమారస్వామికి పాలిచ్చి పెంచారుట. అట్టి కుమారునికి పుట్టుకతోనే దేవసేనాధి పత్యం కలిగింది. అతడు పుట్టిన వెంటనే తారకాసురుణ్ణి సంహరించాడు.

కుమారు డంటే పిల్లవాడు అని అర్థం. మన మనస్సు యోగ సాధనచే పరిపూర్ణమై, దివ్య సంకల్పంతో నిండి ఉన్నప్పుడు అనుక్షణం కుమారత్వంతో నిండి ఉంటుంది. అందువల్లనే కుమారస్వామి ఆయుధం పేరు 'శక్తి' అని చెప్పబడుతుంది. బాహ్య ప్రపంచంలో శక్తి అంటే బరువైన ఒక ఆయుధం. మానసిక ప్రపంచంలో శక్తి అంటే సంకల్ప శక్తి. రాగద్వేషాల స్పర్శ లేకుండా, దివ్యసంకల్పంతో మనస్సు నిండి ఉన్నంతసేపూ మనలో కుమారస్వామి ఉద్భవిస్తూ ఉంటాడు. అతడెప్పుడూ నిత్యనూతనమైన కుర్రవాడు. సాధకులకు అతని ఆరాధన వలన ఎదుర్కొన రాని సంకల్పశక్తి సిద్ధిస్తుంది.

## సుబ్రహ్మణ్యుడు

సంతానదోషం ఉన్నవారికి సుబ్రహ్మణ్య ఆరాధన చేయమని చెప్పే సంప్రదాయం ఒకటి మన దేశంలో ఉన్నది. సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని సర్పాకారంలో పూజచేసే పై ఆచారం సంతానప్రదమయిన మహిమతో సంబంధించి ఉన్నది. అది అవగతమైతే గాని, ఈ మొత్తం సంప్రదాయం అవగతం కాదు. ఇక్కడ ఈ విషయంలో కొంత వివరణ అవసరం. శిరస్సు దగ్గరనుండి వెన్నెముక చివరిదాకా మనుష్యుని శరీరం లోపలి భాగం పడగవిప్పిన సర్పాకారంలో ఉంటుంది. దాని పైనుండి క్రిందకి వరుసగా సహస్రారం, మిగిలిన ఆరు చక్రాలు ఉన్నాయి. ఈ ఏడు కేంద్రాలూ ఒక దారికి ఏడు మలుపులు. వెన్నెముక చివర, మూలా ధారం దగ్గర మన జీవితమనే సర్పంయొక్క తోక ఉన్నది. మన శిరస్సుమీద దాని పడగ ఉన్నది. ఈ మొత్తం సర్పాకారంలో వున్న ఒక దారి అవుతుంది. ఇదే మానవప్రజ్ఞ నుండి దైవప్రజ్ఞ వరకూ దేవతలు (సృష్టి శక్తులు) వేసిన

దారి. ఈ దారి వెంబడి యోగులు యోగాభ్యాసంలో ప్రజ్ఞా మయమైన ప్రయాణం చేస్తారు. ఈ దారిలో తగిలే ఏడు కేంద్రాలనే కొందరు ఏడు కొండలుగా కీర్తించారు. అందు వల్లనే ఏడుకొండలస్వామి అయిన వేంకటేశ్వరుడు శేషశైలం (పాముదారిగల కొండ) పై నున్నాడు. లోపలి లోకంలోనున్న ఏడుకొండలస్వామికి బాహ్యరూపమే బయట లోకంలో ఉన్న ఏడుకొండలస్వామి. లోపలి ప్రజ్ఞను తెలుసుకొనే టందుకే బాహ్యప్రపంచంలో పుణ్యక్షేత్ర యాత్రలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా శేషుడు, సుబ్రహ్మణ్యుడు సర్పాకారమైన దేవతలుగా, దైవాన్ని చేరుకొనే మార్గాలుగా శాస్త్రాల్లో సంకేతింపబడ్డారు. వేంకటేశ్వరుని సుబ్రహ్మణ్య స్వామిగా ఆరాధించే సంప్రదాయం కూడా దక్షిణ భారతదేశంలో ఉన్నది. సుబ్రహ్మణ్యుడు అనగా బ్రహ్మప్రజ్ఞ కలవాడు. అనగా ఆనందమయ కోశాన్ని చేరుకున్నవాడు అని అర్థము.

సప్తధాతుమయమైన మానవ శరీరం అంతా వెన్నెముక లోని నాడీమండలం ప్రభావంతో ప్రజ్ఞావంతమై నిర్వహింప బడుతోంది. సమస్త నాడీమండలానికి కేంద్రం వెన్నెముకే. ఈ సప్తధాతుమయమైన మానవ శరీరం పూర్వ సంస్కారా లతో నిండి ఉంటుంది. అందులో కొన్ని సంస్కారాలు మంచివి, కొన్ని చెడువి ఉంటాయి. మానవ జన్మమంతా మంచి సంస్కారాలతో ప్రభావితం చేయబడుతూ, ఆ యా మంచి, చెడు ప్రవృత్తులను మనస్సునందు ఆపా దించుతూ, సుఖ దుఃఖ సమ్మిశ్రంగా జీవితం సాగి పోతుంది. అన్ని సంస్కారాల్లో ముఖ్యమైనది కామ సంస్కారం. ఇది సమస్త సృష్టి నిరంతరాయంగా నడవడానికి దేవతలు కనిపెట్టిన ఒక విచిత్రానుభూతి. వృక్షాలు, పశుపక్ష్యాదులు మాత్రమే గాక, బుద్ధిజీవులైన మానవులు కూడా దీనికి బద్ధులై గుంజకు కట్టబడిన పశు వులవలె నిస్సహాయులై సృష్టికర్మకు కూలిపని చేస్తూ ఉంటారు. ఈ సంస్కారంతో పవిత్రం చేయబడిన మానవ జన్మే ధన్యమయినది.

జీవుని శరీరధారణకు కామసంకల్పం ముఖ్యమైన నిమిత్త కారణం. దాని కొరకు సృష్టింపబడ్డవే పురుషుల్లో శుక్రం, స్త్రీలలో శోణిత మనబడే ధాతువులు. పురుషునిలో ప్రవేశించిన జీవి పునర్జన్మకు ప్రేరేపింపబడి, కర్మాధీనుడై శుక్రకణం లోనికి ప్రవేశిస్తాడు. ఆ శుక్రకణం శోణిత సంయోగం చెంది, జీవుడు గర్భస్థుడౌతాడు. మన అన్నమయ శరీరంలో నున్న సప్తధాతువుల్లో శుక్రధాతువు అతి సూక్ష్మమైనది. శుక్రకణాలు సర్పాకృతిలో ఉంటాయి. ఎవడు కామప్రవృత్తిలో అపచారం చేస్తాడో, వాడు ఈ సర్పాన్ని హత్య చేసినట్లు. అనగా తీరని దోషం సర్పస్వామి అయిన సుబ్రహ్మణ్యునికి ఆచరించినట్టు. దానివల్ల స్త్రీ పురుషుల శరీరంలో సర్పదోషం అనబడే దోషం ఏర్పడు తుంది. దీనివల్ల సంతానదోషం ఏర్పడుతుంది. అంతేకాదు, యోగాభ్యాసంలో ఊర్ధ్వగతి కల్పింపబడినప్పుడు శుక్ర ధాతువే వెన్నెముక లోపలి బ్రహ్మరంధ్రంలో అంతకన్న సూక్ష్మమైన తేజోమయ ధాతువులుగా రూపొందుతుంది. ఆ సూక్ష్మ పరిణత తేజస్సునే యోగులు కుండలినీ అనే

సర్పంగా సంకేతించారు. ఈ శుక్రం ఊర్ధ్వగతి పట్టినప్పుడు ఓజస్సు, సహస్సు, బలము, భ్రాజస్సు, తేజస్సు, దేవతల ధామంగా పరిణమిస్తుందని వేద మంత్రాలు చెబుతున్నాయి. అనుదినం సంధ్యల్లో గాయత్రిని ధ్యానిస్తున్న సాధకుడు **"ఓజోఽసి, సహోఽసి, బలమసి, భ్రాజోఽసి, దేవానాం ధామనామాసి"** అని కీర్తిస్తున్నాడు. అటుపైన ఈ తేజస్సు ఈ విశ్వసృష్టి చేయబడుతున్న తేజస్సు మూల ప్రకృతిగా మనలో అనుభూత మవుతుంది. దానినే ఈ విశ్వం యొక్క ఆయుర్బలంగా సాధకుడు ధ్యానం చేస్తాడు.

ఈ రీతిగా గర్భధారణానికి కారణాలైన పితృలోకాలకి, ఊర్ధ్వగతికి కారణాలైన దేవ లోకాలకీ శుక్ర ధాతువే మానవునికి నిచ్చెన వంటిది. శీల సంపదతో శుక్రధాతువు భద్రపరచుకొని, దేవ పితృలోకాల్లో తన ఋణాన్ని తీర్చుకో గలిగిన వాడే సుబ్రహ్మణ్యుడు అవుతాడు. అతడే సరైన గృహస్థుగా సత్సంతతిని, సరైన బ్రహ్మచారిగా సద్గతిని పొందగలడు.

# షణ్ముఖుడు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షణ్ముఖుడుగా కీర్తింపబడ్డాడు. అతడు అగ్నిహోత్ర స్వరూపుడు. ఆకాశంలో ఒక నిప్పు రవ్వ వెలిగినట్లు మనం ఊహిస్తే, దానికి ప్రధానంగా నాలుగు వైపులా నాలుగు దిక్కులు, ఊర్ధ్వము, అధస్సు కలిసి మొత్తం ఆరు దిక్కులు ఉంటాయి. ఇలాంటి ఆరు కిరణాలు కలిగిన ఒక ఆకారంగా నిరాలంబమైన సుబ్రహ్మణ్య జ్యోతి వ్యక్త మౌతుంది. కనుక జీవులలో ఉన్న దైవజ్యోతిని ఈ ఆరు దిక్కులకు కేంద్రంగా ధ్యానం చేసినట్లయితే సుబ్రహ్మణ్య ఆరాధన అవుతుంది. మన హృదయం కేంద్రంగా ప్రారంభించి అక్కడ 'నేను' అనే ప్రజ్ఞను ప్రతిష్ఠించి, దాని నుండి తూర్పు, దక్షిణం, పశ్చిమం, ఉత్తరం, ఊర్ధ్వము, అధస్సు అనే దారులు కల్పించాలి. అందులో ఒక్కొక్క దానికి వరుసగా "శ ర వ ణ భ వ" అనే అక్షరాలను (వాటిని మనం మనసారా ఉచ్చరిస్తున్న ధ్వనులను) న్యాసం చేయాలి. అప్పుడు ఐదు జ్ఞానేంద్రియాలు, మనస్సు

షణ్ముఖుని ఆరు ముఖాలుగా ప్రత్యక్ష మవుతాయి. దీని వల్ల అడ్డులేని సంకల్పశక్తి ఉద్భవించడమే గాక, భోగ మోక్ష ప్రదము, సర్వాతీతము, నిర్లిప్తము అయిన పదవి లభిస్తుంది. ఈ విధంగా పవిత్రం చేయబడిన ఇంద్రియాలు, తదాధీనాలైన శక్తులు, తదాధీనాలైన పంచభూతాలు, బాహ్య ప్రపంచం దివ్యములై, అతని సేనగా ఏర్పడతాయి. కనుక సుబ్రహ్మణ్యుని 'సేనాని', 'దేవసేనాధిపతి' అని కూడా పురాణాలు కీర్తిస్తున్నాయి.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పూజా విధానము

*(దేవుని ముందు  దీపమును వెలిగించి, అగరొత్తులను వెలిగించవలెను.)*

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా, *(ఈ మూడు నామములు చదువుచు మూడుసార్లు నీటితో ఆచమనము చేయవలెను.)* గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః.

*(తరువాత తన చుట్టును నీరు జల్లుచు ఈ మంత్రము చదువవలెను.)*

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః ఏతే భూమి భారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే ॥

*(ప్రాణాయామము)*

ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యమ్, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ । ఓ మాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

*(సంకల్పము)*

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమ పాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, *(ఇక్కడ ఏ రెండు నదుల మధ్యలో నున్న ఆ రెండు నదుల పేర్లు చెప్పవలెను.)* ...మధ్య ప్రదేశే, మమ శోభన గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన....

నామ సంవత్సరే....... ఆయనే* ....... ఋతౌ .... మాసే... పక్షే ..... తిథౌ ..... వాసరే ..... శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రీత్యర్థం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతా ముద్దిశ్య షోడశోపచార పూజాం కరిష్యే. *(నీటిని ఉంగరపు వ్రేలితో స్పృశించవలెను.)*

---

*డిసెంబరు 22 నుండి జూన్ 21 వరకు ఉత్తరాయణము, జూన్ 22 నుండి డిసెంబరు 21 వరకు దక్షిణాయనము.

చైత్ర, వైశాఖములు - వసంత ఋతువు, జ్యేష్ఠ, ఆషాఢములు - గ్రీష్మ ఋతువు, శ్రావణ, భాద్రపదములు - వర్ష ఋతువు, ఆశ్వయుజ, కార్తీకములు - శరదృతువు, మార్గశిర, పుష్యములు - హేమంత ఋతువు, మాఘ, ఫాల్గుణములు - శిశిర ఋతువు.

ఆదివారము - భానువాసరే; సోమ - ఇందువాసరే; మంగళ - భౌమవాసరే; బుధ - సౌమ్యవాసరే; గురు - బృహస్పతివాసరే; శుక్ర - భృగువాసరే; శని - స్థిరవాసరే.

## కలశారాధన

*(కలశములో గంధ, పుష్ప, అక్షతలువేసి, కలశమును కుడిచేతితో మూసి)*

కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్ర స్సమాశ్రితః ।
మూలే తత్ర స్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణాః స్మృతాః ॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా ।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ।
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥

*(ఈ క్రింది శ్లోకములు చదివి శుద్ధోదకమును దేవునిపై, తనపై, పూజా సామాగ్రిపై చల్లవలెను.)*

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ ।
నర్మదా సింధు కావేరీ జలేఽస్మిన్ సన్నిధింకురు ।
కావేరీ తుంగభద్రా చ, కృష్ణవేణ్యా చ గౌతమీ ।
భాగీరథీతి విఖ్యాతాః పంచగంగాః ప్రకీర్తితాః ॥

ఆయాస్తు మమ దురితక్షయ కారకాః । శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజార్థం శుద్ధోదకేన దేవం, ఆత్మానం, పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య ॥

## ధ్యానము

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యాయ నమః ।**

**శక్తిహస్తం విరూపాక్షం శిఖివాహనం షడాననమ్ ।**
**దారుణం రిపురోరఘ్నం భావయే కుక్కుటధ్వజమ్ ॥**

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ధ్యాయామి ।**

## ఆవాహనము

**ఓం స్కంధాయ నమః ।**

సహస్రశీర్షా పురుషః । సహస్రాక్ష స్సహస్రపాత్ । స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠ ద్దశాంగుళమ్ ॥

శ్లో॥ దేవసేనాపతేః ప్రాజ్ఞ షణ్ముఖః కీర్తిదాయకః ।
ఆవాహయామి దేవత్వం భక్తాభీష్ట ప్రదాయకః ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ఆవాహయామి ।**

## ఆసనము

**ఓం ద్విషడ్భుజాయ నమః ।**

పురుష ఏవేదగ్ం సర్వం । యద్భూతం యచ్చభవ్యం । ఉతామృతత్వ స్యేశానః । యదన్నే నాతిరోహతి ॥

శ్లో॥ ద్విషడ్భుజ మహాభాగ గుణస్వామి కళాధరా ।
రత్నసింహాసనం చారు గృహాణ పురుషోత్తమా ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । రత్న సింహాసనం సమర్పయామి ।**

## పాద్యము

**ఓం శిఖివాహనాయ నమః ।**

ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః। పాదోఽస్య విశ్వాభూతాని । త్రిపా దస్యాఽమృతం దివి ॥

శ్లో॥ గంగాజలం సమానీతం సుగంధ ద్రవ్యసంయుతమ్।
పాద్యం త్వం ప్రతిగృహ్ణీష్వ దేవదేవ నమోఽస్తుతే ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । పాదయోః పాద్యం సమర్పయామి ।** *(జలములు చల్లవలెను.)*

## అర్ఘ్యము

**ఓం షణ్ముఖాయ నమః ।**

త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదోఽ స్యేహాభవాత్పునః। తతో విష్వ జ్వ్యక్రామత్ । సాశనానశనే అభి ॥

శ్లో॥ ధర్మస్వరూప ధర్మజ్ఞ తులసీదామభూషణ ।
కంబుగ్రీవ మయాదత్తం గృహాణార్ఘ్యం నమోఽ స్తుతే॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । హస్తయో రర్ఘ్యం సమర్పయామి ।** *(పువ్వుతో జలము చల్లవలెను.)*

నమః సర్వభూతాత్మనే విష్ణవే నమః। ఇతి పీఠం సమర్పయామి । *(దేవునిచుట్టు అక్షతలు చల్లవలెను)*

## ఆచమనీయము

**ఓం ప్రాజ్ఞాయ నమః ।**

తస్మా ద్విరా డజాయత । విరాజో అధిపూరుషః । స జాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమి మథోపురః ॥

శ్లో॥ కర్పూరవాసితం తోయం సువర్ణకలశస్థితమ్ ।
దదా మ్యాచమనం భక్త్యా దేవదేవ నమోఽస్తుతే ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ముఖే ఆచమనీయం సమర్పయామి ।**

## స్నానము

**ఓం తారకాసుర సంహారిణే నమః ।**

యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞ మతన్వత । వసంతో అస్యాసీ దాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మ శ్శరద్ధవిః ॥

శ్లో॥ తీర్థోదకైః కాంచనకుంభసంస్థైః
సువాసితై ర్దివ్యసుమంత్రపూతైః ।
మయార్పితం స్నాన మిదం గృహాణ
పాదాబ్జ నిష్ఠ్యూత నదీప్రవాహాః ॥

ఓం ఆపోహిష్ఠామయోభువః । తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యోవశ్శివతమో రసః । తస్య భాజయ

తేహనః। ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామవో ।
యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయథాచ నః ॥

గంగాది సర్వతీర్థేభ్య స్సమాహృతమిదం జలం ।
స్నానం స్వీకురుదేవేశ భక్తచిత్త స్థిరాసన ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । శుద్ధోదకస్నానం సమర్పయామి ।**

స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ॥

## వస్త్రము

**ఓం సురసైన్య సురక్షకాయ నమః ।**

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ । పురుషం జాత మగ్రతః।
తేన దేవా అయజంత । సాధ్యాఋషయశ్చయే ॥

శ్లో॥ స్వర్ణాంచలం చిత్రవిచిత్రశోభితం
కౌశేయయుగ్మం పరికల్పితం మయా ।
దామోదర ప్రావరణం గృహాణ
మాయాచల ప్రాకృత దివ్యరూప ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః ।** (ఉద్గమనీయం సమర్పయామి)। **వస్త్రయుగ్మం సమర్పయామి ॥** *(వస్త్రములను సమర్పించవలెను)*

## యజ్ఞోపవీతము

**ఓం శక్తిధరాయ నమః ।**

తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః । సంభృతం పృషదాజ్యమ్ । పశూగ్‌స్తాగ్‌శ్చక్రే వాయవ్యాన్ । ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే ॥

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ । ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోప వీతం బలమస్తు తేజః ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । యజ్ఞోపవీతం సమర్పయామి ।**

## గంధము

**ఓం దేవసేనాపతయే నమః ।**

తస్మా ద్యజ్ఞాత్సర్వహుతః । ఋచ స్సామాని జజ్ఞిరే ।

ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ । యజుస్తస్మాదజాయత ॥

శ్రీఖండం చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరం ।
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । దివ్య శ్రీచందనం సమర్పయామి । తిలకధారణం సమర్పయామి।**

*(కుంకుమను అలంకరింప వలయును.)*

## పుష్పము

**ఓం వేదగర్భాయ నమః ।**

తస్మాదశ్వా అజాయంత । యేకేచో భయాదతః । గావోహ జజ్ఞిరే తస్మాత్ । తస్మాజ్జాతా అజావయః ॥

మల్లికాది సుగంధాని మాలత్యాదీని వైప్రభో ।
మయాహృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతాం ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । పుష్పాక్షతాన్ సమర్పయామి ।** *(పుష్పములు, అక్షతలు సమర్పించవలెను.)*

## ఆభరణము

ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ఆభరణాన్ సమర్పయామి । *(ఆభరణములు సమర్పించవలెను.)*

## అంగపూజ

| | |
|---|---|
| ఓం అమరస్తుత పాదయుగళాయ నమః | పాదౌ పూజయామి |
| ఓం గుహాయ నమః | గుహ్యం పూజయామి |
| ఓం కటిన్యస్తపాణయే నమః | కటిం పూజయామి |
| ఓం లంబోదరానుజాయ నమః | ఉదరం పూజయామి |
| ఓం సువిశాల వక్షసే నమః | వక్షస్తలం పూజయామి |
| ఓం దయాహృదయాయ నమః | హృదయం పూజయామి |
| ఓం ద్విషడ్బాహవే నమః | బాహూన్ పూజయామి |
| ఓం జ్ఞానశక్తికరాయ నమః | హస్తౌ పూజయామి |
| ఓం శితికంఠ సుతాయ నమః | కంఠం పూజయామి |
| ఓం ద్విషణ్ముఖాయ నమః | ముఖం పూజయామి |
| ఓం సునాసాయ నమః | నాసికే పూజయామి |
| ఓం ద్విషణ్ణేత్రాయ నమః | నేత్రౌ పూజయామి |
| ఓం ఫాలనేత్ర సుతాయ నమః | ఫాలం పూజయామి |

ఓం ద్విషట్కర్ణాయ నమః కర్ణౌ పూజయామి
ఓం పరబ్రహ్మణే నమః శిరం పూజయామి
ఓం సర్వసేనాపతయే నమః సర్వాణ్యంగాణి పూజయామి

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । సర్వాణ్యంగాని పూజయామి ।**

## శ్రీ సుబ్రహ్మణ్య అష్టోత్తరశతనామ స్తోత్రమ్

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యాయ నమః ।**
**ఓం శరవణభవాయ నమః ।**

ఓం స్కందో గుహ ష్షణ్ముఖ శ్చ ఫాలనేత్రసుతః ప్రభుః ।
పింగళః కృత్తికాసూను శ్శిఖివాహో ద్విషడ్భుజః ॥ 1

ద్విషణ్ణేత్ర శ్శక్తిధరః పిశితాశప్రభంజనః ।
తారకాసురసంహారీ రక్షోబలవిమర్దనః ॥ 2

మత్తః ప్రమత్తోన్మత్త శ్చ సురసైన్య స్సురక్షకః ।
దేవసేనాపతిః ప్రాజ్ఞః కృపాళు ర్భక్తవత్సలః ॥ 3

ఉమాసుతశ్శక్తిధరః కుమారః క్రౌంచధారణః ।
సేనానీ రగ్నిజన్మా చ విశాఖశ్శంకరాత్మజః ॥ 4

శివస్వామీ గణస్వామీ సర్వస్వామీ సనాతనః ।
అనంతశక్తి రక్షోభ్యః పార్వతీ ప్రియనందనః ॥ 5

గంగాసుతశ్శరోద్భూత అహూతః పావకాత్మజః ।
జృంభః ప్రజృంభ ఉజ్జృంభః కమలాసునసంస్తుతః ॥ 6

ఏకవర్ణో ద్వివర్ణశ్చ త్రివర్ణ స్సుమనోహరః ।
చతుర్వర్ణః పంచవర్ణః ప్రజాపతిరహర్పతిః ॥ 7

అగ్నిగర్భ శ్శమీగర్భో విశ్వరేతా స్సురారిహా ।
హరిద్వర్ణః శ్శుభకరః పటుశ్చ పటువేషభృత్ ॥ 8

పూషా గభస్తిర్గహనః చంద్రవర్ణః కళాధరః ।
మాయాధరో మహామాయీ కైవల్య శ్శంకరాత్మజః ॥ 9

విశ్వయోని రమేయాత్మా తేజోనిధి రనామయః ।
పరమేష్ఠీ పరబ్రహ్మా వేదగర్భో విరాట్సుతః ॥ 10

పుళిందకన్యాభర్తా చ మహాసారస్వతావృతః ।
ఆశ్రితాఖిలదాతా చ చోరఘ్నో రోగనాశనః ॥ 11

అనంతమూర్తి రానందః శిఖండీకృతకేతనః ।
డంభః పరమడంభశ్చ మహాడంభో వృషాకపిః ॥ 12

కారణోత్పత్తిదేహశ్చ కారణాతీతవిగ్రహః ।
అనీశ్వరోఽమృతః ప్రాణః ప్రాణాయామపరాయణః ॥ 13

విరుద్ధహంతా వీరఘ్నోరక్తాస్యశ్శ్యామకధరః ।
**సుబ్రహ్మణ్యో గుహః ప్రీతో బ్రహ్మణ్యో బ్రాహ్మణప్రియః ॥**

## శ్రీ సుబ్రహ్మణ్య కరావలంబ స్తోత్రమ్

### (శ్రీ సుబ్రహ్మణ్యాష్టకమ్)

హే స్వామినాథ కరుణాకర దీనబంధో ।
శ్రీ పార్వతీశ ముఖపంకజ పద్మబంధో ।
శ్రీశాది దేవగణ పూజిత పాదపద్మ ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 1

దేవాదిదేవసుత దేవగణాధినాథ ।
దేవేంద్రవంద్య మృదుపంకజ మంజుపాద ।
దేవర్షి నారదమునీంద్ర సుగీతకీర్తే ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 2

నిత్యాన్నదాన నిరతాఖిల రోగహారిన్ ।
భాగ్యప్రదాన పరిపూరిత భక్తకామ ।
శ్రుత్యాగమ ప్రణవవాచ్య నిజస్వరూప ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 3

క్రౌంచాసురేంద్ర పరిఖండన శక్తిశూల ।
(చాపాది)పాశాది శస్త్ర పరిమండిత దివ్యపాణే ।
శ్రీ కుండలీశ ధృత తుండ శిఖీంద్రవాహ ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 4

దేవాదిదేవ రథమండల మధ్యవేద్య ।
దేవేంద్ర పీఠ సగరం దృఢ చాపహస్తం ।
శూరం నిహత్య సురకోటిభిరీడ్యమానం ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 5

హారాదిరత్న మణియుక్త కిరీటహార ।
కేయూర కుండల లసత్కవచాభిరామ ।
హేవీర తారక జయామర బృందవంద్య ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 6

పంచాక్షరాది మమమంత్రిత గాంగతోయైః ।
పంచామృతైః ప్రముదితేంద్రముఖై ర్మునీంద్రైః ।
పట్టాభిషిక్త హరియుక్త పరాసనాథ ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 7

శ్రీకార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా ।
కామాదిరోగ కలుషీకృత దుష్టచిత్తం ।
సిక్త్వా తు మా మవ కళాధరకాంతికాంత్యా ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥ 8

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠంతి ద్విజోత్తమా।
తే సర్వే ముక్తి మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః ॥

సుబ్రహ్మణ్యాష్టకం మిదం ప్రాతరుత్థాయ యః పఠేత్ ।
కోటిజన్మ కృతం పాపం తత్ క్షణా దేవ నశ్యతి ॥

# శ్రీ సుబ్రహ్మణ్య స్తోత్రమ్

ఆదిత్య విష్ణు విఘ్నేశ రుద్ర బ్రహ్మ మరుద్గణాః ।
లోకపాలా స్సర్వదేవా శ్చరాచర మిదం జగత్ ॥ 1

సర్వం త్వ మేవ బ్రహ్మైవ అజ మక్షర మద్వయమ్ ।
అప్రమేయం మహాశాంత మచలం నిర్వికారకమ్ ॥ 2

నిరాలంబం నిరావాసం సత్తామాత్ర మగోచరమ్ ।
ఏవం త్వాం మేధయా బుద్ధ్యా సదా పశ్యంతి సూరయః ॥

ఏవ మజ్ఞాన గాఢాంధ తమోపహత చేతసః ।
న పశ్యంతి తథా మూఢాః సదా దుర్గతి హేతవే ॥ 4

విష్ణ్వాదీని స్వరూపాణి లీలా లోకవిడంబనమ్ ।
కర్తు ముద్యమ్య రూపాణి వివిధాని భవంతి చ ॥ 5

తత్త్వదుక్తాః కథా స్యమ్యక్ నిత్య సద్గతి ప్రాప్తయే ।
భక్త్యా శ్రుత్వా పఠిత్వా చ దృష్ట్వా సంపూజ్య శ్రద్ధయా ॥ 6

సర్వా న్కామా నవాప్నోతి భవ దారాధనా త్ఖలు ।
మమపూజా మనుగ్రాహ్య సుప్రసీద భవానఘ ॥ 7

చపలం మన్మథవశ మమర్యాద మసూయకమ్ ।
పంచకం దుఃఖజనకం పాపిష్ఠం పాహి మాం ప్రభో ॥ 8

సుబ్రహ్మణ్య స్తోత్ర మిదం యే పఠంతి ద్విజోత్తమాః ।
తే సర్వే ముక్తి మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః ॥ 9

# శ్రీ సుబ్రహ్మణ్య అష్టోత్తరశతనామావళి

ఓం స్కందాయ నమః
ఓం గుహాయ నమః
ఓం షణ్ముఖాయ నమః
ఓం ఫాలనేత్రసుతాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం పింగళాయ నమః
ఓం కృత్తికాసూనవే నమః
ఓం శిఖివాహనాయ నమః
ఓం ద్విషడ్భుజాయ నమః
ఓం ద్విషణ్ణేత్రాయ నమః 10

ఓం శక్తిధరాయ నమః
ఓం పిశితాశప్రభంజనాయ నమః
ఓం తారకాసురసంహారిణే నమః
ఓం రక్షోబలవిమర్దనాయ నమః
ఓం మత్తాయ నమః
ఓం ప్రమత్తాయ నమః
ఓం ఉన్మత్తాయ నమః
ఓం సురసైన్యసురక్షకాయ నమః
ఓం దేవసేనాపతయే నమః
ఓం ప్రాజ్ఞాయ నమః 20

ఓం కృపాళవే నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం ఉమాసుతాయ నమః
ఓం శక్తిధరాయ నమః
ఓం కుమారాయ నమః
ఓం క్రౌంచధారణాయ నమః
ఓం సేనాన్యై నమః
ఓం అగ్నిజన్మనే నమః
ఓం విశాఖాయ నమః
ఓం శంకరాత్మజాయ నమః 30
ఓం శివస్వామినే నమః
ఓం గణస్వామినే నమః
ఓం సర్వస్వామినే నమః
ఓం సనాతనాయ నమః
ఓం అనంతశక్తయే నమః
ఓం అక్షోభ్యాయ నమః
ఓం పార్వతీప్రియనందనాయ నమః
ఓం గంగాసుతాయ నమః
ఓం శరోద్భూతాయ నమః
ఓం ఆహూతాయ నమః 40
ఓం పావకాత్మజాయ నమః
ఓం జృంభాయ నమః
ఓం ప్రజృంభాయ నమః
ఓం ఉజ్జృంభాయ నమః
ఓం కమలాసనసంస్తుతాయ నమః
ఓం ఏకవర్ణాయ నమః
ఓం ద్వివర్ణాయ నమః
ఓం త్రివర్ణాయ నమః
ఓం సుమనోహరాయ నమః
ఓం చతుర్వర్ణాయ నమః 50
ఓం పంచవర్ణాయ నమః
ఓం ప్రజాపతయే నమః
ఓం అహర్పతయే నమః
ఓం అగ్నిగర్భాయ నమః
ఓం శమీగర్భాయ నమః
ఓం విశ్వరేతసే నమః

ఓం సురారిహాయ నమః
ఓం హరిద్వర్ణాయ నమః
ఓం శుభకరాయ నమః
ఓం వటవే నమః 60
ఓం వటువేషభృతే నమః
ఓం పూషాయ నమః
ఓం గభస్తయే నమః
ఓం గహనాయ నమః
ఓం చంద్రవర్ణాయ నమః
ఓం కళాధరాయ నమః
ఓం ఓం మాయాధరాయ నమః
ఓం కైవల్యాయ నమః
ఓం శంకరాత్మజాయ నమః
ఓం విశ్వయోనయే నమః 70
ఓం అమేయాత్మనే నమః
ఓం తేజనిధయే నమః
ఓం అనామయాయ నమః
ఓం పరమేష్ఠినే నమః
ఓం పరబ్రహ్మణే నమః
ఓం వేదగర్భాయ నమః
ఓం విరాట్సుతాయ నమః
ఓం పుళిందకన్యాభర్త్రే నమః
ఓం మహాసారస్వతావృతాయ నమః
ఓం ఆశ్రితాఖిలధాత్రే నమః 80
ఓం చోరఘ్నాయ నమః
ఓం రోగనాశనాయ నమః
ఓం అనంతమూర్తయే నమః
ఓం ఆనంతాయ నమః
ఓం శిఖండీకృతకేతనాయ నమః
ఓం డంభాయ నమః
ఓం పరమడంభాయ నమః
ఓం మహాడంభాయ నమః
ఓం వృషాకపయే నమః
ఓం కారణోపాత్తదేహాయ నమః 90
ఓం కారణాతీత విగ్రహాయ నమః
ఓం అనీశ్వరాయ నమః

ఓం అమృతాయ నమః
ఓం ప్రాణాయామపరాయణే నమః
ఓం విరుద్ధహంత్రే నమః
ఓం వీరఘ్నాయ నమః
ఓం రక్తశ్యాయ నమః
ఓం శ్యామకధరాయ నమః
ఓం సుబ్రహ్మణ్యాయ నమః
ఓం గుహాయ నమః
ఓం శ్రీ ప్రియాయ నమః
ఓం బ్రహ్మణ్యాయ నమః
ఓం బ్రాహ్మణ ప్రియాయ నమః

(ఇవికాక భక్తులు యథాశక్తి స్తోత్రములు, సహస్రనామములు, అష్టోత్తరములు చదువుకొనవచ్చును.)

## ధూపము

**ఓం అగ్నిజన్మనే నమః ।**

యత్పురుషం వ్యదధుః । కతిథావ్యకల్పయన్ । ముఖం కిమస్య కౌబాహూ । కావూరూ పాదా వుచ్యేతే ॥

వనస్పత్యు ర్భవైర్దివై నానాగంధైస్సుసంయుతమ్ ।
ఆఘ్రేయం సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ధూప మాఘ్రాపయామి ।**

## దీపము

**ఓం సనాతనాయ నమః ।**

బ్రాహ్మణోஉస్య ముఖ మాసీత్ । బాహూ రాజన్యః కృతః। ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాయోజితం మయా ।
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । దీపం దర్శయామి ।** *(దీపములను వెలిగించి చూపవలెను.)*

## నైవేద్యము

**ఓం కమలాసన సంస్తుతాయ నమః ।**

చంద్రమా మనసో జాతః । చక్షోస్సూర్యో అజాయత । ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ । ప్రాణాద్వాయు రజాయత ॥

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

సత్యంత్వర్తేన పరిషించామి (పగలు) । ఋతం త్వర్తేన పరిషించామి (రాత్రి అయినచో) । అమృతమస్తు । అమృతోపస్తరణమసి । (నివేదన చేయు పదార్థములను పుష్పపు నీటితో తడుపుచు)

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ........... నైవేద్యమ్ సమర్పయామి ।**

ఓం ప్రాణాయ స్వాహా । ఓం అపానాయస్వాహా । ఓం వ్యానాయ స్వాహా । ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా । మధ్యే మధ్యే అమృత పానీయం సమర్పయామి । ఉత్తరాపోశనం సమర్పయామి । హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి । శుద్ధాచమనీయమ్ సమర్పయామి ॥

## తాంబూలము

**ఓం శరోద్భూతాయ నమః ।**

నాభ్యా ఆసీ దంతరిక్షమ్ । శీర్ష్ణోద్యౌ స్సమవర్తత । పద్భ్యాగ్ం భూమిర్దిశ శ్రోత్రాత్ । తథాలోకాగ్ం అకల్పయన్॥

పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతం ।
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । తాంబూలం సమర్పయామి.**

## నీరాజనము

**ఓం వృషాకపియే నమః ।**

వేదాహ మేతమ్ పురుషం మహాంతమ్ । ఆదిత్యవర్ణం తమసస్తుపారే । సర్వాణి రూపాణి విచిత్యధీరః । నామాని కృత్వాఽ భివదన్ యదాస్తే ।

శ్రియేజాత శ్రియ అనిర్యాయ శ్రియం వయో జనితృభ్యో దదాతు । శ్రియం వసానాఽ మృతత్వ మాయన్ భవంతి సద్య స్సమిధా మితద్యూన్ ॥

శ్రియయేవైనం త్రచ్ఛియ మాదధాతి సంతత మృచాం వషట్కృతం సంధత్తం సంధీయతే ప్రజయా పశుభిర్య ఏవం వేద । ఓం సంతత శ్రీరస్తు । సమస్త సన్మంగళాని భవంతు ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమః । కర్పూర నీరాజనం సమర్పయామి ।**

నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి॥

## మంత్రపుష్పము

ధాతా పురస్తాద్య ముదాజహార । శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః । తమేవం విద్వానమృత ఇహ భవతి । నాన్యఃపంథా అయనాయ విద్యతే ॥

సహస్రశీర్‌షం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్ ।
విశ్వం నారాయణం దేవమక్షరం పరమం పదమ్ ।
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్ ।
విశ్వమేవేదం పురుష స్తద్విశ్వముపజీవతి ।
పతిం విశ్వస్యా త్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్ ।
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్ ।
నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః ।
నారాయణ పరంబ్రహ్మతత్త్వం నారాయణః పరః ।
నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః ।

యచ్చకించి జ్జగథ్సర్వం దృశ్యతే శ్రూయతేఽ పివా ।
అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యనారాయణస్థితః ।
అనన్త మవ్యయం కవిగ్ం సముద్రేఽ న్తం విశ్వశంభువమ్।
పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధో ముఖమ్ ।
అధోనిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యా ముపరితిష్ఠతి ।
జ్వాలమాలాకులంభాతి విశ్వస్యాయతనం మహత్ ।
సన్తతగ్ం శిలాభిస్తులమ్బత్యాకోశ సంనిభమ్ ।
తస్యాన్తేసుషిరగ్ం సూక్ష్మం తస్మిన్థ్సర్వం ప్రతిష్ఠితమ్ ।
తస్యమధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః ।
సోఽ గ్రభుగ్విభజ న్తిష్ఠన్నాహారమజరః కవిః ।
తిర్యగూర్ధ్వమధశ్శాయీరశ్మయ స్తస్య సన్తతా ।
సన్తాపయతి స్వందేహమాపాదతల మస్తగః ।
తస్యమధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః ।
నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా ।
నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా ।
తస్యాశ్శిఖాయా మధ్యేపరమాత్మా వ్యవస్థితః ।
సబ్రహ్మ సశివ స్సహరి స్సేన్ద్రసోఽ క్షరః పరమస్స్వరాట్ ।

ఋతగ్ం సత్యంపరం బ్రహ్మ పురుషం కృష్ణపిఙ్గలమ్ ।
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై నమోనమః ॥

**ఓం తత్పురుషాయ విద్మహే । మహాసేనాయ ధీమహి । తన్నష్షణ్ముఖః ప్రచోదయాత్ ॥**

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । సువర్ణ దివ్య మంత్రపుష్పం సమర్పయామి ।**

## నమస్కారము

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥

నమోఽ స్త్వనంతాయ సహస్రమూర్తయే
సహస్రపాదాక్షి శిరోరు బాహువే ।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సహస్రకోటీ యుగధారిణే నమః

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః। అనేక ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి।**

## ప్రదక్షిణము

త్రాహిమాంకృపయా దేవా శరణాగత వత్సల। అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ। తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష షణ్ముఖ ॥

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః। ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి।** *(ఆత్మ ప్రదక్షిణ చేయవలెను.)*

ఛత్ర చామర గీత నృత్య ఆందోళికా అశ్వారోహణ
గజారోహణ సమస్త రాజోపచారాన్ మనసా సమర్పయామి॥

*(పుష్పములు సమర్పించవలయును)*

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్ ॥

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సనాతన ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా యథాశక్తి పూజయా భగవాన్ సర్వాత్మకః ।

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । సుప్రీతో సుప్రసన్నో వరదోభవతు ॥**

**ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామినే నమః । ప్రసాదమ్ శిరసా గృహ్ణామి ।**

లోకా స్సమస్తా స్సుఖినో భవంతు ।

(మూడు పర్యాయములు)

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

## అనుబంధము

# శ్రీ సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రమ్

భజేహం కుమారం భవానీకుమారం
గళోల్లాసిహారం నమత్స ద్విహారమ్ ।
రిపుస్తోమపారం నృసింహావతారం
సదా నిర్వికారం గుహం నిర్విచారమ్ ॥ 1

నమామీశపుత్రం జపాశోణగాత్రం
సురారాతిశత్రుం రవీంద్వగ్ని నేత్రమ్ ।
మహాబర్హిపత్రం శివాస్యాబ్జమిత్రం
ప్రభాస్వత్కళత్రం పురాణం పవిత్రమ్ ॥ 2

అనేకార్కకోటిప్రభావజ్జ్వలంతం
మనోహారిమాణిక్యభూషోజ్జ్వలం తమ్ ।
శ్రితానామభీష్టం నిసాంతం నితాంతం
భజే షణ్ముఖం తం శరచ్చంద్రకాంతమ్ ॥ 3

కృపావారికల్లోల భాస్వత్కటాక్షం
విరాజన్మనోహారిశోణాంబుజాక్షమ్
ప్రయోగప్రదాన ప్రవాహైకదక్షం
భజే కాంతి కాంతం పరస్తోమరక్షమ్ ॥ 4

సుకస్తూరిసిందూరభాస్వల్లలాటం
దయాపూర్ణ చిత్తంమహాదేవపుత్రమ్ ।
రవీందూల్లసద్రత్న రాజత్కిరీటం
భజే క్రీడితాకాశ గంగాద్రికూటమ్ ॥ 5

సుకుందప్రసూనావలీశోభితాంగం
శరత్పూర్ణ చంద్రప్రభాకాంతికాన్తమ్ ।
శిరీష ప్రసూనాభిరామం భవతం
భజే దేవసేనాపతిం వల్లభం తమ్ ॥ 6

సులావణ్యసత్సూర్యకోటిప్రతీకం
ప్రభుం తారకారిం ద్విషడ్బాహుమీశమ్ ।
నిజార్కప్రభాదీప్యమానాఖిలాశం
భజే పార్వతీప్రాణపుత్రం సుకేశమ్ ॥ 7

అజం సర్వలోకప్రియం లోకనాథం
గుహం శూరపద్మాదిదం భోళిధారమ్ ।
సుచారుం సునాసాపుటం సచ్చరిత్రం
భజే కార్తికేయం సదా బాహులేయమ్ ॥ 8

శరారణ్యసంభూతమింద్రాదివంద్యం
ద్విషడ్బాహుసంఖ్యాయుధ శ్రేణిరమ్యమ్ ।
మరుత్సారథిం కుక్కుటేశం సుకేతుం
భజే యోగిహృత్పద్మమధ్యాదివాసమ్ ॥ 9

విరించీంద్రవల్లీశ దేవేశముఖ్య
ప్రశస్తామరస్తోమసంస్తూయమాన ।
దిశ త్వం దయాళో శ్రియం నిశ్చలాం మే
వినాత్వాం గతి కా ప్రభో మే ప్రసీద ॥ 10

పదాంభోజసేవాసమాయాతబృందా
రకశ్రేణిశోటీరభాస్వల్లలాటమ్ ।
కళత్రోల్లసత్పార్శ్వయుగ్మం వరేణ్యం
భజే దేవ మాద్యంతహీనప్రభావమ్ ॥ 11

భవాంభోధిమధ్యే తంగేపతంతం
ప్రభో మాం సదాపూర్ణ దృష్ట్యా సమీక్ష్య ।
భవద్భక్తినావోద్ధర త్వం దయాళో
సుగత్యంతరం నాస్తి దేవ ప్రసీద ॥ 12

గళే రత్నభూషం తనౌ మంజువేషం
కరే జ్ఞానశక్తిం దరస్మేర మాస్యే ।
కటిన్యస్తపాణిం శిఖిస్థం కుమారం
భజేహం గుహాదన్యదైవం న మన్యే ॥ 13

దయాహీనచిత్తం పరద్రోహ (పాత్రం) వృత్తిం
సదాపాపశీలం గురోర్భక్తిహీనమ్ ।
అనన్యావలంబం భవన్నేత్రపాత్రం
కృపాశీల మాం భో పవిత్రం కురుత్వమ్ ॥ 14

మహాసేన గాంగేయ వల్లీసహాయ
ప్రభో తారకారేషడాస్యామరేశ ।
సదా పాయసాన్న ప్రియస్త్వం గుహేతి
స్మరిష్యామి భక్త్యా కదాహం విభో త్వామ్ ॥ 15

ప్రతాపస్య బాహో నమద్వీరబాహో
ప్రభో కార్తికేయేష్ట కామప్రదేతి ।
యదా యే పఠంతే భవంతం తదేవం
ప్రసన్నం సుతోషం బహుశ్రీం దదాసి ॥ 16

అపారాతి దారిద్ర్యవారాశిమధ్యే
భ్రమంతంజని గ్రాహపూర్ణే నితాంతమ్ ।
మహాసేన మాముద్ధర త్వం కటాక్షా
వలోనేన కించి త్ప్రసీద ప్రసీద ॥ 17

స్థిరాం దేహి భక్తిం భవత్పాదపద్మే
శ్రియం నిశ్చలాం దేహి మహ్యాం కుమార ।
గుహం చంద్రతారం సువంశాభి వృద్ధిం
కురుత్వం ప్రభో మే మనఃకల్పసాల ॥ 18

నమస్తే నమస్తే మహాశక్తిపాణే
నమస్తే నమస్తే లసద్వ్రజపాణే ।
నమస్తే నమస్తే కటిన్యస్తపాణే
నమస్తే నమస్తే సదాభీష్టపాణే ॥ 19

నమస్తే నమస్తే మహాశక్తిధారిన్
నమస్తే సురాణాం మహాసౌఖ్యదాయిన్ ।
నమస్తే సదా కుక్కుటే శోగ్నికేతా
స్సమస్తాపరాధం విభో మే క్షమస్వ ॥ 20

కుమారాత్పరం కర్మయోగం న జానే
కుమారాత్పరం కర్మశీలం న జానే ।
య ఏకో మునీనాం హృదబ్జాధివాస
శ్శివాంకం సమారుహ్యా సత్పీఠకల్పమ్ ॥ 21

విరించాయ మంత్రోపదేశం చకార
ప్రమోదేవ సోయం తనోతు శ్రియం మే ।
య మాహుః పరం వేదశూరేషు ముఖ్యం
సదా యస్య శక్త్యా జగద్భీతభీతమ్ ॥ 22

యమాశ్రిత్య దేవాః స్థిరం స్వర్గపాలా
స్సదోంకార రూపం చిదానంద మీఢే ।
గుహస్తోత్రమేతత్ కృతం తారకారేః
భుజంగ ప్రయాతేన హృద్యేన కాంతమ్ ॥ 23

జనా యే పఠంతే మహాభక్తియుక్తాః
ప్రమోదేవ సాయం ప్రభాతే విశేషః ।
నజన్మర్క్ష యోగే యదా తే పఠన్తే
మనో వాంఛితాన్ సర్వకామాన్ లభంతే ॥ 24

## శ్రీ సుబ్రహ్మణ్య షోడశనామ స్తోత్రమ్

అస్యశ్రీసుబ్రహ్మణ్యషోడశనామస్తోత్రమహామంత్రస్య అగస్త్యో భగవా నృషిః, అనుష్టుప్ఛన్దః, సుబ్రహ్మణ్యో దేవతా, మమేష్ట సిధ్యర్థే జపే వినియోగః ।

### ధ్యానమ్

షడ్వక్త్రం శిఖివాహనం త్రిణయనం చిత్రామ్బరాలంకృతం
శక్తిం వజ్రమసిం త్రిశూలమభయం ఖేటం దనుశ్చక్రకమ్ ।
పాశం కుక్కుటమంకుశం చ వరదం హస్తైర్దధానం సదా
ధ్యాయేదీప్సితసిద్ధిదం శివసుతం స్కన్దం సురారాధిపమ్ । 1

ప్రథమోజ్ఞానశక్త్యాత్మా ద్వితీయః స్కన్దఏవ చ ।
అగ్నిగర్భస్తృతీయస్తు బాహులేయశ్చతుర్థకః ॥ 2

గాంగేయః పంచమః ప్రోక్తః షష్ఠశ్శరవణోద్భవః ।
సప్తమః కార్తికేయశ్చ కుమారశ్చాష్టమస్తథా ॥ 3

నవమః షణ్ముఖః ప్రోక్తః తారకారిః స్మృతో దశ ।
ఏకాదశశ్చ సేనానీః గుహో ద్వాదశ ఏవ చ ॥ 4

త్రయోదశో బ్రహ్మచారీ శివతేజశ్చతుర్దశః ।
క్రౌంచధారీ పంచదశః షోడశశ్శిఖివాహనః ॥ 5

షోడశైతాని నామాని యో జపేద్భక్తిసంయుతః ।
బృహస్పతిసమో బుద్ధ్యా తేజసా బ్రహ్మణస్సమః ॥ 6

## OTHER BOOKS THROUGH MASTER K. PARVATHI KUMAR

*The following books are available in: English (E), German (G), Spanish (S), French (F), Hebrew (H), Telugu (T), Hindi (HI) and Kannada (K) languages.*

| | | |
|---|---|---|
| 1. | Agni (E/G/S) | 60-00 |
| 2. | Antardarsana Dhyanamulu (T) | 100-00 |
| 3. | Anveshakudu (T) | 60-00 |
| 4. | Asangudu (T) | 15-00 |
| 5. | Ayurvedic Principles (E) | |
| 6. | Bharateeya Sampradayamu (T/Hi) | 10-00 |
| 7. | Cow ('Govu' Mahatyam Vivarana) (E/T/K) | 20-00 |
| 8. | Devapi Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 9. | Doctorine of Eternal Presence (E) | 10-00 |
| 10. | Gayatri Mantra - Avagahana (T) | 10-00 |
| 11. | Geetopanishad - Gnana Yogamu (T) | 25-00 |
| 12. | Geetopanishad - Karma Yogamu (T) | 20-00 |
| 13. | Geetopanishad - Sankhya Yogamu (T) | 25-00 |
| 14. | Geetopanishad - Karmasanyasa Yogamu (T) | 20-00 |
| 15. | Health & Harmony (E) | 120-00 |
| 16. | Himalaya Guru Parampara (T/Hi) | 12-00 |
| 17. | Jupiter-The Path of Expansion (E/G/S) | 40-00 |
| 18. | Jyotirlinga Yatra (T) | 20-00 |

| | | |
|---|---|---|
| 19. | Katha Deepika (T) | 40-00 |
| 20. | Listening to Invisible Master (E/G/S/F/H) | 20-00 |
| 21. | Lord Maitreya-The World Teacher (E/G/S/F/H) | |
| 22. | Maitreya Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 23. | Mana Mastaru Garu (T) | 60-00 |
| 24. | Mantrams-Their Significance and Practice (E/G/S) | 35-00 |
| 25. | Marriage-A Sacrament (E) | |
| 26. | Maruvu Maharshi Bodhalu (T/Hi) | 60-00 |
| 27. | Master C.V.V. (Birthday Message) (T) | 30-00 |
| 28. | Master C.V.V. Noothana Yogamu (T) | 20-00 |
| 29. | Master C.V.V. Yogamu (T) | 20-00 |
| 30. | Master C.V.V. Yogamu-Karma Rahityamu (T) | 10-00 |
| 31. | Master C.V.V. - May Call !(E/G/S) | 100-00 |
| 32. | Master C.V.V. - May Call ! II (E) | 100-00 |
| 33. | Master C.V.V. The Initiator - Master E.K. The Inspiror (E) | 15-00 |
| 34. | Master E.K. - The New Age Teacher (E/G/S) | 70-00 |
| 35. | Occult Meditations (E/G/S) | 100-00 |
| 36. | Omkaram (T) | 30-00 |
| 37. | Pranayamam (T) | 10-00 |
| 38. | Prayers (E/G/S) | 100-00 |
| 39. | Rudra (E/G/S) | 30-00 |
| 40. | Sangha Neeti (Vidura Bodhamrutamu) (T) | 75-00 |

| | | |
|---|---|---|
| 41. | Sankhya - The Sacred Doctrine (E/G/S) | 75-00 |
| 42. | Saraswathi - The Word (E/G/S) | 60-00 |
| 43. | Saturn-The Path of Systematised Growth (E/G/S) | 40-00 |
| 44. | Shodasopachara Pooja - Avagahana (T) | 10-00 |
| 45. | Sound-The Key and its Application (E/G/S) | 40-00 |
| 46. | Sri Dattatreya (E/G/S/T/Hi) | 33-00 |
| 47 | Sri Gurupaduka Sthavam (T) | 30-00 |
| 48. | Sri Krishna Namamrutham (T) | 25-00 |
| 49. | Sri Lalitha-1 (T) | 40-00 |
| 50. | Sri Lalitha-2 (T) | 40-00 |
| 51. | Sri Lalitha-3 (T) | 40-00 |
| 52. | Sri Lalitha-4 (T) | 40-00 |
| 53. | Sri Sastri Garu (E/G/S/F/T/H) | 40-00 |
| 54. | Sri Shiridi Sai Sayings (E/G/S/T/Hi) | 80-00 |
| 55. | The Aquarian Cross (E/G/S) | 100-00 |
| 56. | The Doctorine of Ethics (E) | 35-00 |
| 57. | The Etheric Body (E/G/S) | |
| 58. | The Path of Synthesis (E) | 40-00 |
| 59. | The Splendor of Seven Hills (E/T/Hi) | 15-00 |
| 60. | The White Lotus (E/G/S) | 20-00 |
| 61. | Time - The Key (E/G/S) | |
| 62. | Venus - The Path of Immortality (E/G/S) | 80-00 |
| 63. | Vrutrasura Rahasyam (T) | 35-00 |
| 64. | Wisdom Teachings of Vidura (E/G/S) | 80-00 |

65. Commentary on Om Namonarayanaya (S)
66. Master Jesus, Life and Teachings (S)
67. The Path of Meditation (S)
68. Stories for Disciples (S)
69. Spirituality in Daily Life (S)
70. Special Practices for Disciples (S)
71. Fundamentals of Health & Healing (S)
72. Ganesha, The Cosmic Lord of Groupings (S)
73. Astrology and Healing (S)

## DHANISHTA OTHER PUBLICATIONS

| | | |
|---|---|---|
| 1. | Puranapurushuni Pooja Vidhanam (T) | 10-00 |
| 2. | Sarannavaratra Pooja Vidhanamu (T) | 25-00 |
| 3. | Sri Dattatreya Pooja Vidhanamu (T) | 10-00 |
| 4. | Sri Hanuman Chalisa (T) | 15-00 |
| 5. | Sri Mahalakshmi Pooja Vidhanamu (T) | 12-00 |
| 6. | Sri Siva Hridayamu (T) | 5-00 |
| 7. | Sri Siva Pooja (T) | 15-00 |
| 8. | Sri Soukumarya Satakam (T) | 10-00 |
| 9. | Sri Surya Pooja Vidhanamu (T) | 7-00 |
| 10. | Sri Rama Pooja Vidhanamu (T) | 10-00 |
| 11. | Sri Venkateswara Pooja Vidhanamu (T) | 8-00 |
| 12. | Vinayaka Vratakalpamu (T) | 35-00 |
| 13. | Vishnu Sahasranamam (T) | 12-00 |